## నయా మాల్

# సూపర్ ఆఫర్‌తో జెడ్ 10

**ఓ నలుగురు** స్టూడెంట్స్ కలిస్తే చాలు.. మార్కెట్‌లోకి వచ్చే కొత్త ఫోన్ల గురించి కచ్చితంగా టాపిక్ వస్తుంది. అదీ బడ్జెట్‌లో ఉంటే మరింత క్రేజీగా డిస్కస్ చేస్తారు. అలాంటి ఫోన్ ఒకటి మార్కెట్లోకి వస్తోంది. అదే ఐక్యూ జెడ్ (iQOO Z)10 సిరీస్. గేమింగ్, చదువు, ఆఫీస్ వర్క్‌కి బాగా ఉపయోగపడే మోడల్ ఇది. ఈ సిరీస్ ఫోన్లు ఇప్పుడు మార్కెట్‌లో సందడి చేస్తున్నాయి. కాలేజ్ స్టూడెంట్స్, యంగ్ ప్రొఫెషనల్స్ కోసమే దీన్ని ప్రత్యేకంగా రూపొందిచారు. దీంట్లో మెయిన్ ఫీచర్ బ్యాటరీ. 7300ఎంఏహెచ్ బ్యాటరీని ఫోన్‌తో అందిస్తున్నారు. ఇప్పటివరకూ మొబైల్స్‌లో వచ్చిన అతిపెద్ద బ్యాటరీ ఇదే! ప్రాసెసర్ విషయానికి వస్తే జెడ్ 10లో స్నాప్ డ్రాగన్ 7 ఎస్ జెన్ 3 ఎస్ఓసీ. గేమింగ్, మల్టిటాస్కింగ్‌కి బాగా సపోర్ట్ అవుతుంది. జెడ్10ఎక్స్‌లో మీడియా టెక్ డైమెన్సిటీ 7300 చిప్ ఉంటుంది. 5000 నిట్స్ బ్రైట్‌నెస్‌తో సూర్యకాంతిలోనూ స్పష్టంగా చూడొచ్చు. ట్రిపుల్ సెటప్‌గా ఉంటుంది. ఫోన్ ఆండ్రాయిడ్ 15తో, ఫన్‌టచ్ ఓఎస్‌లో పనిచేస్తుంది.

**ధర:** రూ. 20,000

**దొరుకు చోటు:** అన్ని ప్రముఖ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ స్టోర్లు



# అందరికీ.. అన్నిటికీ!




**ఉద్యోగ** అవసరాల కోసం.. పిల్లల చదువులకూ.. ఇంటి పనులకూ ఓ ట్యాబ్ ఉంటే బాగుంటుంది అనుకుంటాం. అయితే, అది బడ్జెట్‌లో ఉండాలని చూస్తాం. అంతేకాదు.. ఆ ట్యాబ్లెట్ ఓ ఎంటర్‌టైన్మెంట్ అడ్డాగా ఉండాలి అనుకుంటాం. అలాగైతే.. మీరు షామీ కంపెనీ అందిస్తున్న 'ప్యాడ్ 7' గురించి తెలుసుకోవాలి. అన్ని పనుల్ని చక్కబెట్టేసి.. ఇంట్లో ఖాళీగా ఉన్నప్పుడు సినిమాలు చూడొచ్చు. అంతేనా.. గేమింగ్ ప్రియులకూ షామీ ప్యాడ్ 7 సూపర్ ఆప్షన్. ఈ ట్యాబ్లెట్ డిస్‌ప్లే చాలా బాగుంది. 3.2 కే క్రిస్టల్ రెస్ డిస్‌ప్లే. దీంట్లో సినిమా, వీడియోలు చూసేందుకు ఇష్టపడతారు. 144 హెచ్‌జడ్ రిఫ్రెష్ రేట్‌తో గేమ్స్‌ను సాఫ్ట్‌గా ఆడొచ్చు. స్నాప్ డ్రాగన్ 7+ జెన్ 3 ప్రాసెసర్ దీనికి బలం. ఇది మునుపటి మోడల్స్ కంటే 2 రెట్లు వేగంగా పనిచేస్తుంది. గేమ్స్, మల్టిటాస్కింగ్‌లో ఎక్కడా ల్యాగ్ కనిపించదు. ఎల్‌పీడీడీఆర్5ఎక్స్ ర్యామ్, యూఎఫ్ఎస్ 4.0 స్టోరేజ్‌తో ఫైల్స్ వేగంగా ఓపెన్ అవుతాయి. 8850 ఎంఏహెచ్ బ్యాటరీ 16 గంటలు పనిచేస్తుంది. 45 వాట్స్ టర్బో చార్జింగ్‌తో త్వరగా ఫుల్‌చార్జ్ అవుతుంది. క్వాడ్ స్పీకర్‌లు, డాల్బీ ఎట్ మోస్‌తో సినిమా సౌండ్ థియేటర్‌లా అనిపిస్తుంది. ఫోకస్ కీబోర్డ్‌తో టైపింగ్ సులభం. హైపర్ ఓఎస్2తో వాడకం స్మూత్‌గా ఉంటుంది.

**ధర:** రూ. 27,999

**దొరుకు చోటు:** అన్ని ప్రముఖ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ స్టోర్లు

# ఇంటికి స్మార్ట్ గార్డ్!!


ఇంట్లో పెద్దవాళ్లో.. చంటి పిల్లలో ఉంటే తగిన జాగ్రత్తలు కచ్చితంగా తీసుకుంటాం. వాటిలో కెమెరా నిఘా ఒకటి. ఎందుకంటే.. మనం ఏం చేస్తున్నా వారిని ఓ కంట కనిపెడుతూ ఉండాల్సిందే. అంతేకాదు.. ఇళ్లలో ఇప్పుడు రక్షణ కెమెరాల్ని అమర్చుకోవడం అనివార్యంగా మారింది. అందుకే ఇంటి రక్షణ కోసం.. ట్రూ వ్యూ క్యూబ్ కాంపాక్ట్ ఇండోర్ వైర్‌లెస్ సెక్యూరిటీ కెమెరాని వాడొచ్చు. ఈ కెమెరా 1080 పీ హెచ్‌డీ గ్రేడ్‌లో స్పష్టమైన వీడియోలు తీస్తుంది. 4ఎంఎం ఫిక్స్‌డ్ లెన్స్‌తో వీడియోలను క్లియర్‌గా చూపిస్తుంది. టూ-వే ఆడియోతో ఇంట్లో ఉన్న వారితో మాట్లాడొచ్చు. హై-సెన్సిటివ్ మైక్, స్పీకర్‌తో ఈ కెమెరా పనిచేస్తుంది. మోషన్ డిటెక్షన్ ఫీచర్ కూడా ఉంది. కస్టమర్ వాయిస్ రికార్డింగ్‌తో అలర్ట్స్ సెట్ చేసుకోవచ్చు. 256 జీబీ వరకు మైక్రో ఎస్‌డీ కార్డ్‌తో స్టోరేజ్ సదుపాయం ఉంది. క్లౌడ్ స్టోరేజ్ కూడా ఆప్షనల్‌గా సపోర్ట్ చేస్తుంది. సెటప్ చాలా ఈజీ! వైఫైలో క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి నిమిషాల్లో సెట్ చేయొచ్చు. అలెక్సా సపోర్ట్ కూడా ఉంది.



**ధర:** రూ. 999

**దొరుకు చోటు:** అన్ని ప్రముఖ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ స్టోర్లు

# స్మార్ట్ గ్యాస్ లైటర్



మనం రోజూ వాడే ముఖ్యమైన వస్తువుల్లో గ్యాస్ లైటర్ ఒకటి. అది కనిపించకపోయినా.. వెలగకపోయినా.. వచ్చే చిరాకు గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అందుకే మీరు వంటగదిలో స్టవ్ వెలిగించాలన్నా.. పూజ గదిలో దీపాలు వెలిగించాలన్నా.. క్యాంపింగ్‌లో ఫైర్ స్టార్ట్ చేయాలన్నా.. ఇలా అన్నిటికీ ఒకే స్మార్ట్ లైటర్‌ని వాడొచ్చు. అదే బెలోక్సీ యూఎస్‌బీ ప్లాస్మా రీచార్జబుల్ లైటర్. ఇది మనం రెగ్యులర్‌గా వాడే లైటర్‌లా కాదు. ఇది ఫ్లేమ్ లెస్, విండ్‌ప్రూఫ్ డిజైన్‌తో రూపొందింది. దీంతో ఎలాంటి పరిస్థితుల్లో.. దేన్నయినా వెలిగించొచ్చు. ఈ లైటర్ చాలా సేఫ్ కూడా. ఇతర లైటర్లతో పోల్చితే శబ్దం చాలా తక్కువ వస్తుంది. సేఫ్టీ స్విచ్ డిజైన్‌తో దీన్ని సురక్షితంగా వాడుకునే వీలుంది. దీనికి 10 సెం.మీ పొడవైన ఫ్లెక్సిబుల్ నెక్ ఉంది. 360 డిగ్రీల్లో ఎటైనా తిప్పుకోవచ్చు. లైట్‌వెయిట్ డిజైన్‌తో రూపొందించడంతో దీన్ని ఎక్కడికైనా తీసుకెళ్లొచ్చు. క్యాండిల్స్, పటాకులను సురక్షితంగా వెలిగిస్తుంది. ఎల్ఈడీ బ్యాటరీ డిస్‌ప్లే ఉంది. 5 ఎల్ఈడీలు పూర్తిగా వెలిగితే ఫుల్ చార్జ్ అయినట్టు. ఒక్కసారి చార్జ్ చేస్తే 500 సార్లు వాడొచ్చు! యూఎస్‌బీ కేబుల్‌తో రీచార్జ్ అవుతుంది.

- **ధర:** రూ. 289
- **దొరుకు చోటు:** అన్ని ప్రముఖ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ స్టోర్లు